నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 362 | శుక్రవారం, 29 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-






# ఎన్టీఆర్‌కు.. భారత రత్న!

కేంద్ర ప్రభుత్వానికి వినతి.. మహానాడులో ఏకగ్రీవ తీర్మానం

టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి..

ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా

రైతుకు నేస్తం.. మహిళలకు అండ, కార్మికులకు అభయం

అన్న ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్న చంద్రబాబు

# విజయన్‌పై ఈడీ దాడుల వెనుక బీజేపీ, కాంగ్రెస్ హస్తం

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** బీజేపీ దుర్మార్గాలకు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతున్న తమ పార్టీ నాయకులను కేసులతో భయపెట్టడం, బెదిరింపులకు దిగడం వంటి చర్యలకు మోడీ సర్కారు పూనుకున్నదని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు విమర్శించారు. బెదిరింపులకు, కేసులకు భయపడబోమనీ, ప్రతిఘటనా ఉద్యమాలతో మరింత బలపడతామని నొక్కి చెప్పారు. కేరళం మాజీ సీఎం పినరయి విజయన్‌పై ఈడీ దాడులను నిరసిస్తూ గురువారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ముందు ఎంబీ భవన్(సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయం) నుంచి ఆర్టీసీ క్రాస్ రోడ్డు వరకు నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. 'ఈడీ, మోడీ గో బ్యాక్ గోబ్యాక్..., పినరయి విజయన్ ఇంటిపై ఈడీ దాడిని ఖండించండి..ఖండించండి..., మోడీ, ఈడీ డౌన్‌డౌన్..., బీజేపీ రాజకీయ కక్ష? సాధింపు చర్యలను అడ్డుకుందాం..అడ్డుకుందాం..' అంటూ నినాదాలు చేశారు.ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద నిరసనలో రాఘవులు మాట్లాడుతూ..కేరళం మాజీ సీఎం, పొలిట్ బ్యూరో సభ్యులు పినరయి విజయన్ ఒక్క అవినీతి కేసు కూడా లేదన్నారు. ఈడీ చెబుతున్న కేసులో నిందితులుగానీ, ఆ సంస్థగానీ ఏనాడూ విజయన్ పేరును ప్రస్తావించలేదని ఎత్తిచూపారు. ఇది ముమ్మాటికీ రాజకీయ దాడేనని తేల్చిచెప్పారు. విచారణల పేరుతో దాడులు చేయడం వామపక్ష?లను, సీపీఐ(ఎం) దెబ్బతీయడంలో భాగమేనన్నారు.కేంద్ర దర్యాపు సంస్థలతో దాడులు చేయించడం బీజేపీకి కొత్తగాదనీ, బీజేపీకి ఆటంకంగా మారిన కేజ్రీవాల్, సిసోడియా, ఆప్ నేతలు, జార్ఖండ్ సీఎం సోరెన్, తదితరులపై ఈడీని ప్రయోగించి రాజకీయంగా అణచివేసిందని విమర్శించారు. మరికొందరు నేతలను తనవైపు తిప్పుకుని, లొంగదీసుకుని సీఎంలను చేసిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై ఈడీ కేసులు పెట్టి విచారణల పేరుతో కోర్టుల చుట్టూ తిప్పిందని గుర్తుచేశారు. ప్రజలకు, ప్రతిపక్ష?లకు విమర్శించే హక్కు, ప్రశ్నించే గొంతుకలు ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర దర్యాప్తు



సంస్థల దాడులను సీపీఐ(ఎం) ఖండిస్తూ వస్తోందన్నారు.కాంగ్రెస్ పార్టీ నిధులను ఐటీ స్తంభింపజేస్తే కూడా సీపీఐ(ఎం) ఖండించిందని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రజలను సమీకరించి ప్రతిఘటించే ఉద్యమాలు చేసే సీపీఐ(ఎం) నాయకులపై ఈ విధంగా దాడులు జరుగుతుంటే కాంగ్రెస్ నేతల మౌనం వెనుక మర్మం ఏంటని ప్రశ్నించారు. కేరళంలో సీపీఐ(ఎం) బలహీనం చేయాలనే దుర్మార్గపూరిత ఆలోచనతో కాంగ్రెస్, బీజేపీలు కలిపి ఈ దాడికి ఉసిగొల్పాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని విమర్శించారు. ఇటీవల కొత్త ముఖ్యమంత్రి వీడీ సతీశన్ ప్రధాని మోడీని కలిసినప్పుడు విజయన్‌ను అరెస్టు చేయాలని ఒత్తిడి తెచ్చారనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు.విజయన్‌ను అరెస్టు చేయాలని రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో డిమాండ్ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రజాస్వామ్యం ముఖ్యమా? బీజేపీ నియంతృత్వానికి సహకరించడం ముఖ్యమా? అనే విషయాన్ని కాంగ్రెస్ తేల్చుకోవాలని సూచించారు. ఢిల్లీలో అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎం.ఏబేబీ, పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, తదితరులు నిరసన తెలియజేసినందుకు అరెస్టు చేసి నిర్బంధించడాన్ని తప్పుబట్టారు.విజయన్‌పైనే కాదు ఇంకెంత మంది సీపీఐ(ఎం) నాయకులపై కేసులు పెట్టి వేధించినా బీజేపీకి, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక, లౌకిక శక్తులను కలుపుకుని సీపీఐ(ఎం) పోరాడుతుందని స్పష్టం చేశారు. ఆ పోరాటంలో కలిసి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ..పినరయి విజయన్‌పై ఈడీ దాడులను ఖండిస్తున్నామన్నారు. ప్రతిపక్ష? పార్టీలను దెబ్బతీసి అప్రతిష్ట పాలు చేయడానికి అక్రమ కేసులు పెట్టడం, పార్టీలను చీల్చడం వంటి నియంతృత్వధోరణులను కొనసాగించడానికి రాజ్యాంగ సంస్థలను బీజేపీ వాడుకుంటున్నదని విమర్శించారు. ఇలాంటి దాడులు జరుగుతుంటే కాంగ్రెస్ పార్టీ గమ్మగా ఉంటే ఆ పార్టీ మరింత నిర్వీర్యం అవుతుందని హెచ్చరించారు. మోడీ సర్కారు అప్రజాస్వామిక విధానాలను మేధావులు, ప్రజాస్వామిక వాదులు, ప్రజలు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు టి.జ్యోతి, జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి(మాజీ ఎమ్మెల్యే), ఎస్.వీరయ్య, చుక్క రాములు, టి.సాగర్, పాలడుగు భాస్కర్, అబ్బాస్, మల్లులక్ష్మి, బండారు రవికుమార్, పి.ప్రభాకర్, నున్నా నాగేశ్వర్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు, హైదరాబాద్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర సీఎంకి రేవంత్ రెడ్డి లేఖ



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టులో అత్యంత కీలకమైన 'తుమ్మిడిహెట్టి బ్యారేజ్' నిర్మాణం , దాని ఎత్తుపై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రికి అధికారికంగా ఒక లేఖ రాశారు. ఈ బ్యారేజ్ అంశంపై చర్చించేందుకు తెలంగాణ ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రతినిధుల బృందంతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని, అందుకు అనుకూలమైన తేదీని త్వరగా ఖరారు చేయాలని రేవంత్ రెడ్డి ఆ లేఖలో కోరారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు:సీఎం

2లో....

## ఇండ్లు కట్టకుంటే నేను పోటీ చేయను కడితే మీరు సిద్ధమేనా?

2లో....



## ఆ కుటుంబానికి మోడీ-షా బాధ్యత వహించాలి: రాహుల్ గాంధీ

2



## త్వరలోనే ఆర్టీసీ గుర్తింపు సంఘానికి ఎన్నికలు

- కాలుష్య రహిత రవాణాయే లక్ష్యం :ఈవీ బస్సుల ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం
- రాష్ట్రవ్యాప్తంగా 1050 బస్సులు సేవలందిస్తున్నాయని వాఖ్య



# సేఫ్టీ లేని నిర్మాణాలు ప్రజల పాలిట యమపాశాలు

**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు నియోజకవర్గ లో ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు.వివిధ కాలనీలలో ఇరుకైన నిర్మాణాలతో నిర్మాణాలు చేపడుతూ ధన ఆర్జనే ధ్యేయంగా,తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇంద్రేశం మున్సిపల్ బిల్డర్లు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో కొన్ని కాలనీలలో భవనం ఉండగా మరోపక్క దానికి అనుకొని మరికొన్ని భవనాలు నిర్మిస్తూ ఎటువంటి సేఫ్టీ లేకుండా సెట్ బ్యాక్ లేకుండా భవనాలను నిర్మిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బిల్డర్ల పై, భవనల పై చర్య తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ప్రతిరోజు ఏదో ఒకచోట షార్ట్ సర్క్యూట్ ద్వారా ఎన్నో ప్రమాదాలు జరిగిన ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తున్నారు. తూతూ మంత్రంగా అక్రమ నిర్మాణాల భవనాలకు నోటీసులు ఇస్తూ ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని అధికారులు కాలయాపన చేస్తున్నారు. నోటీసులు ఇచ్చిన భవన నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు. మున్సిపల్ అధికారుల అండదండలతో ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో బిల్డర్ల నిర్మాణాలు మూడు పూలు ఆరు కాయలుగా సాగుతోంది. గతంలో ఇంద్రేశం గ్రామపంచాయతీ గా ఉన్నప్పుడు తీసుకున్న అనుమతులతో నేడు మున్సిపాలిటీగా మారిన గ్రామపంచాయతీ అనుమతులు జి ప్లస్ టు అనుమతులు ఉండగా నేడు జి ప్లస్ ఫోర్, జి ప్లస్ ఫైవ్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న, ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం జరుగుతున్న స్థానిక మున్సిపల్ అధికారులు మాత్రం శక్తి వంచన లేకుండా సహాయ సహకారాలు బిల్డర్లకు అందిస్తున్నారని ప్రచారం సాగుతోంది.ఇంద్రేశం మున్సిపాలిటీ పై జిల్లా అధికారుల ఆశీస్సులు మెండుగా ఉన్నట్టు ప్రచారం సాగుతోంది. జిల్లా అధికారుల అండదండతో,ఆ ధైర్యంతోనే బిల్డర్లు ఇష్ట రాజ్యాంగ జి ప్లస్ టు, జి ప్లస్ ఫోర్ నిర్మాణాలు చేపడుతున్నారని ప్రచారం .వివిధ పత్రికల్లో వివిధ ఛానల్ లో అక్రమ నిర్మాణాలపై వార్తలు వచ్చిన జిల్లా అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో స్థానిక ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం ఈ మున్సిపాలిటీపై ప్రత్యేక శ్రద్ధ వహించి అక్రమ నిర్మాణాలను అరికట్టి, ప్రజల ప్రాణాలు మరియు ప్రభుత్వ ఖజానాకు గండిపడకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# ఆ కుటుంబానికి మోడీ-షా బాధ్యత వహించాలి: రాహుల్ గాంధీ

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** ఈ ఏడాది మే 3న నిర్వహించిన నీట్-యూడీ పరీక్ష రద్దు అయిన విషయం తెలిసిందే. రాజస్థాన్‌లో పేపర్ లీక్ కారణంగా సదరు ఎగ్జామ్‌ను రద్దు చేస్తున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. దీంతో మనస్థాపం చెందిన పలువురు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈక్రమంలో తాజాగా ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బాధిత కుటుంబాలను పరామర్శించారు.గురువారం ఢిల్లీలోని సూసైడ్ చేసుకున్న ప్రదీప్ మేఘ్వాల్ కుటుంబసభ్యులను కలిశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా వెల్లడించారు. విద్యార్థి మృతికి ప్రధాని మోడీ, అమిత్ షా బాధ్యత వహించాలని, ఆ విద్యార్థిది ఆత్మహత్య కాదని అవినీతి కారణంగా ప్రదీప్ మరణించాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కుమారుని మరణం ఆ కుటుంబానికి తీరని లోటు, మేఘ్వాల్ మరణానికి "విచ్ఛిన్నమైన, అవినీతిమయమైన వ్యవస్థే" కారణమని గాంధీ పేర్కొన్నారు. పరీక్ష నిర్వహణ బాధ్యతలను "మాఫియా" చేతుల్లోకి అప్పగించారని, ఈ దుర్ఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. "ఈ రోజు, నేను మేధావి విద్యార్థి ప్రదీప్ మేఘ్వాల్ కుటుంబాన్ని కలిశాను, చీజుజు పేపర్ లీక్ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన ప్రదీప్, తన ప్రాణాలను తానే బలి తీసుకున్నాడు. వారి బాధను మాటల్లో వర్ణించడం అసాధ్యం. ఒక తల్లిదండ్రులు తమ కుమారుడిని కోల్పోయారు, అసలు వారి తప్పేమీ లేదు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు చదువు, పోటీ, తమ భవిష్యత్తుకు సంబంధించిన ఒత్తిడిలో జీవిస్తున్నారు. ఇలాంటి సమయంలో పేపర్ లీక్ జరిగినప్పుడు, కేవలం ఒక పరీక్ష మాత్రమే విచ్ఛిన్నం కాదు---ఒక విద్యార్థి కల, ఒక కుటుంబం మొత్తం ముక్కలైపోతుంది. ప్రదీప్ మరణం ఆత్మహత్య కాదు---అది ఒక విచ్ఛిన్నమైన, అవినీతిమయమైన వ్యవస్థ ఫలితం. పరీక్షల నిర్వహణ వ్యవస్థను మాఫియా చేతుల్లోకి అప్పగించిన వారు, నేటికీ తమ పదవులకు అతుక్కుపోయి కూర్చున్న వారు (మోడీ-షా) ఈ కుటుంబానికి జవాబుదారీగా ఉండాలి' అని రాసుకొచ్చారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు:సీఎం



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** త్యాగనిరతి, దైవభక్తికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్హా) పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం చేయడానికి సిద్ధపడిన గొప్ప సంఘటనను స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని సీఎం గుర్తు చేశారు. బక్రీద్ పండుగ మనిషికి త్యాగం, దాతృత్వం, విశ్వాసం, మానవత్వం వంటి గొప్ప విలువలను గుర్తుచేస్తుందని అన్నారు. జీవితంలో ఎలాంటి కష్టాలు ఎదురైనా దేవుడిపై నమ్మకంతో సన్మార్గంలో ముందుకు సాగాలనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తోందని తెలిపారు. తమకు ఉన్నదాంట్లో కొంతైనా అవసరమైన వారికి పంచిపెట్టడం కన్నా గొప్ప దానం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ ప్రపంచానికి చాటిచెబుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఇండ్లు కట్టకుంటే నేను పోటీ చేయను కడితే మీరు సిద్ధమేనా?

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** హైదరాబాద్ నగరంలో ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పాలనలో నిర్మించిన ఇండ్ల కంటే వచ్చే రెండున్నర ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇండ్లు నిర్మిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఒకవేళ ఇండ్లను నిర్మించకపోతే తాను వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయబోనని స్పష్టం చేశారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇండ్లు నిర్మిస్తే కేటీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకుండా ఉంటారా? అని మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజహరుద్దీన్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌తో కలిసి మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లోనే తాము ఓట్లు అడుగుతామని చెప్పారు. డబుల్ బెడ్రూం ఇండ్లు కట్టిన ప్రాంతాల్లోనే బీఆర్ఎస్ ఓట్లు అడగడానికి సిద్ధమా? అని ప్రశ్నించారు.ఓఆర్ఆర్ లోపల క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని అన్నారు. మలి విడతలో కూడా పట్టణ ప్రాంతాలకు మరో లక్ష ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు పూర్తి స్థాయి విధివిధానాలు రూపొందిస్తున్నామని వెల్లడించారు.ఇప్పటికే క్యూర్ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాల పరిశీలన ప్రారంభించామనీ, కేవలం 12 రోజుల వ్యవధిలోనే 39 నుంచి 40 స్థలాలను గుర్తించామని వివరించారు. వెయ్యి గజాల నుంచి 25 ఎకరాల వరకు ఉన్న ప్రభుత్వ భూముల్లో నిరుపేదల ఆత్మగౌరవానికి చిహ్నాలైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని అన్నారు. ఈ ఇండ్లను ఆడబిడ్డల పేరిట ప్రభుత్వం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం హైదరాబాద్‌లో సుమారు 45 వేల నుంచి 46 వేల ఇండ్ల నిర్మాణం చేపట్టిందని గుర్తు చేశారు. అందులో 20 వేలకుపైగా ఇండ్లను అసంపూర్తిగా వదిలేసిందని చెప్పారు. నిర్మించిన ఇండ్లలో కూడా సుమారు 16 వేల పైచిలుకు ఇండ్లలో లబ్ధిదారులు నివసించలేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు.హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 40 ఏండ్ల క్రితం జి ప్లస్ టూ విధానంలో నిర్మించిన ఇండ్లు ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయని చెప్పారు. జిల్లాల కలెక్టర్లు నివేదికలు ఇచ్చినా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం ఆ పాత ఇండ్ల స్థానంలో కొత్త ఇండ్లు నిర్మించి పేద లకు గౌరవప్రదమైన జీవనం అందిస్తుందని చెప్పారు.

**10 వేల గ్రామాల్లో ఇండ్లు కట్టలేదు : పొన్నం**

రాష్ట్రంలో 12 వేల గ్రామ పంచాయతీలున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గత ప్రభుత్వం పది వేల గ్రామాల్లో డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించలేదని చెప్పారు. తాము 12 వేల గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు.

# త్వరలోనే ఆర్టీసీ గుర్తింపు సంఘానికి ఎన్నికలు





**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** ఆర్టీసీ గుర్తింపు సంఘానికి త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆ తర్వాత ఎన్నికైన సంఘంతో కలిసి ఆర్టీసీ విలీన ప్రక్రియను ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. కాలుష్య రహిత రవాణాయే లక్ష్యంగా ఈవీ బస్సులు ప్రవేశపెడుతున్నట్టు చెప్పారు. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో కాలుష్య రహిత ప్రజా రవాణాను పెంపొందించే దిశగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మరో ముందడుగు వేసిందన్నారు. గ్రీన్ ఛాలెంజ్‌లో భాగంగా బుధవారం కూకట్‌పల్లి డిపోకు చెందిన 60 నూతన ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ భవిష్యత్తులో హైదరాబాద్ నగరం వాయు కాలుష్యం కోరల్లో చిక్కుకుని మరో ఢిల్లీలా మారకూడదనే ఉద్దేశంతోనే పర్యావరణ హిత ఎలక్ట్రిక్ బస్సులను పెద్ద ఎత్తున అందుబాటులోకి తెస్తున్నామని ప్రకటించారు. ప్రస్తుతం ఒక్క హైదరాబాద్‌లోనే 540 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1050 ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయని గుర్తుచేశారు. కార్మికులకు పీఆర్సీ అమలుతో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. కార్మికుల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ప్రతి రెండో మంగళవారం ప్రత్యేకంగా సమయం కేటాయించనున్నట్టు వివరించారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ ఈవీ బస్సుల విస్తరణలో భాగంగా ప్రధాన డిపోలు, బస్టాండ్లల్లో అత్యాధునిక ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలియజేశారు. శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం లేని ప్రయాణాన్ని అందిస్తున్నామన్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. సంస్థను లాభాల బాటలో నడిపిస్తూనే, ప్రయాణికులకు సురక్షితమైన, అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.

కొత్తగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిక్ బస్సులు ప్రయాణికులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయనీ, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎండీ నాగిరెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్కుమార్,కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్, కలెక్టర్ మనుచౌదరి టికెట్ తీసుకుని నూతన బస్సుల్లో ప్రయాణించారు. వీరితోపాటు ఆర్టీసీ ఈడీ లు సిహెచ్.వెంకన్న, రాజశేఖర్ తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


# అక్రమ నిర్మాణాల పై అధికారుల విచిత్ర వైఖరి..

- *అక్షరాల లక్షల రూపాయల ఆదాయానికి శఠగోపం...
- *అధికార పార్టీ నాయకుల ఒత్తిడా.. ముడుపుల మాయనా..
- *సంక్షేమ పథకాలను నడపడానికి ప్రభుత్వం పాట్లు..
- *ఆదాయానికి భారీగా గండి కొడుతున్నా అధికార పార్టీ గల్లి నాయకులు.
- *ఇది ముమ్మాటికి అధికారుల విధినిర్వహణ లోపం..













**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కాప్రా మున్సిపల్ సర్కిల్లో టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో అంతులేని గోల్మాల్ చేస్తున్నారని కాప్రా సర్కిల్ ప్రజల ఊహ గానాలు నెజమనేల కప్ర సర్కిల్ అధికారుల తీరు కనబడుతోంది. ఎక్కడో ఒక చోట అనుమతులకు విరుద్ధంగా పెంటహౌస్ నిర్మాణం చేస్తే సీజ్ చేస్తున్నా అధికారులు కొన్ని నిర్మాణాలలో భారీగా అవకతవకలు జరిగినా నిమ్మకు నిరత్తనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇందులో అధికారులకు ముడుపులు అందాయని ప్రజల అనుమానాలు నిజమేల ఉన్నాయి. కాప్రా సర్కిల్ వంపుగూడ లో భారీ భవన నిర్మాణం అందుకు నిదర్శనం. ఏకంగా కమర్షియల్, గ్రౌండ్ నిర్మాణం మరియు మూడు ఫ్లోర్లు , అలాగే పెంటహౌస్ నిర్మాణం పై కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం అధికారుల నిజాయతీకి పరాకాష్ట గా నిలిచింది. పద్మశాలి టౌన్ షిప్ లో కూడా గ్రౌండ్ నిర్మాణం మరియు మూడు ఫ్లోర్లు మరియు చర్లపల్లి మోదీ బంగ్లాస్ కు ఎదురుగా భారీ కమర్షియల్ నిర్మాణం పై కూడా చర్యలు శూన్యం. ఎందుకు వీటిపై అధికారులు ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవడం లేదని కాప్రా అధికారుల పై ప్రజలకు పలు అనుమానాలు తావిస్తోంది. ఇదివరకు ఎన్నో అక్రమ నిర్మాణాల పై అధికార యంత్రాంగం చర్యలు తీసుకొన్నారు. అక్రమ నిర్మాణ షెడ్లను, రేకుల షెటర్లను కుల దోసినా అధికారులు మరి ఇంతా బారీగా నిర్మాణ లోపాలతో నిర్మిస్తున్న నిర్మాణాలపై మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం పై రాజకీయ ప్రముఖుల ప్రోద్బలం ఉందని, లేదా లంచాలకు తలొగ్గారు అని పలు రకాలుగా అధికారుల తీరు పై అనుమానాలు కలుగుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణాల పై అధికారులకు ప్రసార మాధ్యమాల్లో సమాచారం ఇచ్చినప్పటికీ స్పందించకపోవడం శోచనీయం. ఇది ముమ్మాటికి అధికారుల విధి నిర్వహణ లోపం.ఇకనైనా అధికారాల పాలనా యంత్రాంగం పై ప్రదర్శకత, జవాబు దారితనం,చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యమకారులు బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు





**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి ఈద్గా వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఐక్యవేదిక కన్వీనర్ మంద బాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మలి దశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులు రైల్ రోకో, రాస్తారోకో, సడక్ బంద్, వంటావార్పు, సకల జనుల సమ్మె వంటి అనేక పోరాట కార్యక్రమాల ద్వారా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా అనేక మంది ఉద్యమకారులు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రజాపాలనలోనైనా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు కేటాయించాలని, ఉద్యమకారుల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలలు లేదా కళాశాలల్లో ఉచిత విద్య అందించాలని, గౌరవ వేతనం మంజూరు చేయాలని, ఆరోగ్య రక్షణ కోసం హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు.బక్రీద్ పర్వదినం శాంతి, ప్రతీక అని పేర్కొంటూ సమాజంలో అన్ని వర్గాలు ఐక్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మంద బాస్కర్ రెడ్డితో పాటు దర్గా శ్రీనివాస్, వాలందాస్ మల్లేష్ గౌడ్, కుమ్మరి వెంకటేష్, చింతల రాజు, అంజనేయులు, దప్పు జీవన్ కుమార్, రామకృష్ణ గౌడ్, ఎండి గరీబ్, రఫిక్ ,వడ్డెర ఎల్లయ్యలు పాల్గొని పరస్పరం అలయ్ బలయ్ తీసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# జవహర్ నాగర్ డంపింగ్ యార్డ్ పై నాగారం బీజేపీ అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆవేదన..







**ఘట్కేసార్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ బీజేపీ అద్యక్షులు కొండా బోయిన నాగరాజు యాదవ్ జవహర్ నాగర్ డంపింగ్ యార్డ్ పై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ మన ప్రాంతాలకు ఈ డంపింగ్ యార్డ్ను చూస్తూ ఇదే హైటెక్ సిటీ, కోకాపేట్ సెజ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, శంషాబాద్ ఎయిర్పోర్ట్ అని తృప్తి పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోనూ పాలకుల నిర్లక్ష్యం వల్ల దశాబ్దాలుగా ఈ ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలోనే ఉన్నాయి. ప్రఖ్యాత కేంద్ర ప్రభుత్వ సంస్థలు అయిన ఎన్ఎఫ్సి ఇండియా ఇమిటెడ్ ఈసీఐఎల్ లో ఇంతా పెద్ద సంస్థలు ఉన్నప్పటికీ, త్రేతాయుగం నాటి ఆధ్యాత్మిక క్షేత్రమైన కీసర గుట్ట టెంపుల్, చర్లపల్లి పారిశ్రామిక వాడ, చర్లపల్లి రైల్వే స్టేషన్, పోచారం ఇన్ఫో సిస్ క్యాంపస్, పోచారం మైండ్స్పేస్ వంటి కీలక ప్రాంతాలు ఉన్నప్పటికీ ఇప్పటికీ సరైన మెట్రో కనెక్టివిటీ, రోడ్లు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు మరియు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి లేక వెనుకబడి ఉన్నాయి.ఇంతటి సామర్థ్యం ఉన్న ఈస్ట్ హైదరాబాద్ ప్రాంతం రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బిందువుగా మారాల్సింది పోయి, ప్రభుత్వాల నిర్లక్ష్యంతో డంపింగ్ యార్డులు, కాలుష్యం, ట్రాఫిక్ సమస్యలు మరియు నిర్లక్ష్యానికి ప్రతీకగా మారింది. ప్రజలకు కావాల్సింది చెత్త కుప్పలు కాదు --- ఉద్యోగాలు, పరిశ్రమలు, మెట్రో కనెక్టివిటీ, విద్య, వైద్యం మరియు ఆధునిక మౌలిక వసతులు.ఇకనైనా ఉమ్మడి కీసర మండలానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాలు మరియు యువత ఒకే వేదికపైకి వచ్చి ఈ ప్రాంత అభివృద్ధి కోసం సమిష్టిగా పోరాడాల్సిన అవసరం ఉంది."ప్రాంతం మారాలంటే ప్రజల ఆవేదన ఉద్యమంగా మారాలి."అని నాగారం డివిజన్ బీజేపీ అద్యక్షులు కొండా బోయిన నాగరాజు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

# దొంగతనం దాడి ధ్వంసం కేసులో ఆకుల ప్రభాకర్, ఆకుల నరేష్ అలుగూరి గిరిబాబు పై (ఎఫ్ ఐ ఆర్) ఎఫ్ఐఆర్ నమోదు..

**న్యూస్ ఛానల్, తాళాలు పగలగొట్టి 25 లక్షల విలువ చేసే ఎలక్ట్రానిక్ పరికరాల చోరీ..**
**అర్ధరాత్రి తాళాలు, సీసీ కెమెరాలు ధ్వంసం చేసి, డివిఆర్ ను ఎత్తుకెళ్లిన దుండగులు. .**
**చోరీ చేసిన, దుండగులు, ఆకుల ప్రభాకర్ ఆకుల నరేష్ గిరిబాబు లను అదుపులోకి తీసుకున్న పోలీసులు..**
**జవహర్ నగర్ నివాసులైన ఆకుల ప్రభాకర్ నరేష్ తండ్రి కొడుకులు రిమాండ్..?**








**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ లో ఏవి (ఏ వి) న్యూస్ ఛానల్ , నేటితరం దినపత్రిక కార్యాలయంలోకి, అర్ధరాత్రి అక్రమంగా ప్రవేశించి కార్యాలయం తాళాలు పగల కొట్టి, ఛానల్ కార్యాలయంలోని దాదాపు 25 లక్షల రూపాయల విలువచేసే ఐదు విలువైన కంప్యూటర్స్, మూడు సోనీ కెమెరాలు, రెండు కలర్ ప్రింటర్స్,(55 ఇంచుల) ఎల్ఈడి టీవీ, ఓవెన్ తో పాటు, విలువైన ఎలక్ట్రిక్ పరికరాలు 15వేల రూపాయల నగదు ను చోరీ చేసి, న్యూస్ ఛానల్ ను ధ్వంసం చేసిన, దొంగల ముఠాను,,(గా 1). అలుగురి గిరిబాబు, కోదాడ నివాసి, ఆకుల ప్రభాకర్ గౌడ్, జవహర్ నగర్ (కాప్రా) మేడ్చల్ జిల్లా నివాసి, ఆకుల నరేష్ గౌడ్ నా/శీ ఆకుల ప్రభాకర్ గౌడ్, జవహర్ నగర్ (కాప్రా) మేడ్చల్ జిల్లా నివాసులను జవహర్ నగర్ పోలీసులు , అదుపులోకి తీసుకొని ఎఫ్ ఐ ఆర్ చీశీ..734/2026 తేదీ 23,బి05బి2026... సెక్షన్ 329(4),324(4),303(2),351(2)352,79,తీ/ ష,3(5)దీచీూ కేసు నమోదు చేసుకొని, నిందితులను రిమాండ్ చర్లపల్లి జైలుకు తరలించిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. పోలీసులు, బాధితులు బి ప్రవల్లిక, (న్యూస్ చానల్ సీఈవో) తెలిపిన వివరాల ప్రకారం. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని, వెంకటరమణ కాలనీలో, గత మూడు సంవత్సరాలుగా, నిర్వహణ కొనసాగుతున్న ఏవి న్యూస్ ఛానల్ పై తేదీ 23.5. 2026, అర్ధరాత్రి, ఆకుల ప్రభాకర్, అతని కుమారుడు ఆకుల నరేష్, (జవహర్ నగర్ నివాసులు) అతని స్నేహితుడు అలుగూరి గిరిబాబులు, అనుచరులు 10 మంది కలిసి ఓ ముఠాగా, ఏర్పడి, పలు చోరీలకు కిడ్నాప్ లకు పాల్పడినట్లు పోలీసులు తేల్చేశారు. గతంలో గిరిబాబు అతని అనుచరులపై కిడ్నాప్ 420 చోరీల కేసులు నమోదైనట్లు పోలీస్ రికార్డుల్లో నమోదయ్యాయి.. తేదీ మే 22 , తేదీ సాయంత్రం 5బి00 గంటలకు న్యూస్ ఛానల్, కార్యాలయానికి తాళాలు వేసి, ఇంటికి వెళ్లగా అర్ధరాత్రి, ఆకుల ప్రభాకర్ ఆకుల నరేష్, అలుగూరి గిరిబాబు, వీరి అనుచర వర్గం దాదాపు పదిమందికి పైగా, ఛానల్ కార్యాలయంలోని సీసీ కెమెరాలు వైర్లను, తొలగించి ప్రధాన గేటు తాలాన్ని పగలకొట్టి, కార్యాలయం లోపలికి అక్రమంగా ప్రవేశించి ప్రధాన ద్వారం దర్వాజాతో పాటు, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్, దర్వాజల తాళాలు పగలగొట్టి, అందులో ఉన్న , ఐదు విలువైన కంప్యూటర్స్,, మూడు హెచ్ డీ సోనీ కెమెరాలు, ఎల్ఈడి (55)టీవీ, ఓవిన్, సీసీ కెమెరాల డివిఆర్ బాక్స్, తో పాటు 15 వేల రూపాయల నగదు విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలను, చోరీ చేసి కార్యాలయాన్ని ధ్వంసం చేశారు,.

23వ తేదీ మధ్యాహ్నం ఆఫీస్ కార్యాలయానికి విచ్చేయగా, ప్రధాన గేటు తాళం తో పాటు, రెండు దర్వాజల తాళాలు, 12 సీసీ కెమెరాలు వైర్లను కట్ చేసి, ఆఫీస్ కార్యాలయంలోని, 25 లక్షల విలువ చేసే ఎలక్ట్రానిక్స్ పరికరాలను దొంగిలించారు,. దీంతో వెంటనే ఛానల్ ఓనర్ 100 నెంబర్ కు డయల్ చేయగా ,జవహర్ నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి విచ్చేశారు,.. న్యూస్ ఛానల్ సీఈఓ బొమ్మ ప్రవల్లిక జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో, 23వ తేదీ రాత్రి 9 గంటల పది నిమిషాలకు జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ ఎస్ సైదులుకు ఫిర్యాదు చేయడంతో, సంఘటన స్థలానికి విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఎండి ఇద్రిస్ అలీ, దొంగతనం జరిగిన సంఘటనను పంచనామా చేసి, నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు అని ఒక ప్రకటన లో తెలిపారు.



FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500

1. District Malkajgiri P.S. Jawaharnagar Year 2026 FIR No. 734/2026 Date 23-05-2026
2. Acts & Section(s): 329(4),324(4),303(2),351(2),352,79,r/w 3(5) BNS
3. a) Occurrence of Offence: Day Friday Date & Time From 22-05-2026 17:00:00
Date & Time To Prior To Time Period
b) Information Received at P.S.: Date & Time 23-05-2026 21:10:00
General Diary Reference: Entry No 17 Date & Time 23-05-2026 21:10:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 5 Kms, East Beat No.
b) Address Place Area/Mandal Keesara Street/Village Dammaiguda Old village
City/District MEDCHAL MALKAJGIRI State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Smt. B. Pravalika
b) Father's /Husband's Name Amarender
c) Date/Year of Birth Age Years
d) Nationality India e) Caste
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Mobile No. 8074671575
h) Address House No 7-80-3-54 Area/Mandal Keesara Street/Village Dammaiguda Old village
City/District MEDCHAL MALKAJGIRI State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Aluguri Giri Babu
b) Father's /Husband's Name
c) Occupation Male

# చెంగిచెర్ల ఎక్స్ రోడ్డులో బిఅర్ఎస్ పార్టీ సభ్యత్వ సన్నాహక సమావేశం..

## సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా చేమకూర మహేందర్ రెడ్డి



**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ తులిప్స్ గ్రాండ్ హోటల్,చెంగిచెర్ల ఎక్స్ రోడ్ లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మెంబర్షిప్ సన్నాహక సమావేశానికి మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి బి అర్ ఎస్ పార్టీ నాయకుడు చామాకురా మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ఆయన పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని , రాగిడి లక్ష్మారెడ్డి సూచించారు. పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను మరింత పెంచేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు మంద సంజీవ్ రెడ్డి పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కొత్త రవి గౌడ్ , మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యం



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యమైన కేస్ వివరాలు ఇలా ఉన్నాయి స్వర్ణవ దుత్త సన్నాఫ్ ఆశిష్ దుత్త మృతి సీనియర్ సైట్ ఇంజనీర్ స్కైటెక్ ఇంజనీర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నివాసం మూసి నగర్ మౌలాలి తెలియజేయునది ఏమనగా తేదీ 17. 5. 2026 నాడు సమయం అందాజ మధ్యాహ్నం 1:00 కి వారి కన్స్ట్రక్షన్ వర్కర్ ఆగు రామ్ కిషోర్ హేమ్బ్రమ్ సన్నాఫ్ సురుజ్ లాల్ హేమ్బ్రమ్ వయస్సు 38 సంవత్సరాలు ఎవరికి చెప్పకుండా కన్స్ట్రక్షన్ సైట్ నుండి వెళ్ళాడు అతని వివరాలకై చుట్టుపక్కల మరియు బంధువుల వద్ద వెతకడం వల్ల ఫిర్యాదు చేయడం ఆలస్యం అయ్యింది. తప్పిపోయిన వ్యక్తి వివరాలు హైటు 5.7 అడుగులు, కలర్ చామన చాయ, చివరగా ధరించిన డ్రెస్ గ్రీన్ కలర్ షర్ట్ మరియు బ్లూ ట్రౌసెర్ . ఈరోజు ఇట్టి విషయమై ఫిర్యాదుదారు చేసిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని పోలీస్ అధికారులు తెలిపారు.

# జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ప్రపంచంలోనే అతిపెద్ద నందీశ్వర విగ్రహం ఏర్పాటు-డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి మండలం ఫసల్ వాది లోని జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ప్రపంచంలోనే అతిపెద్ద నందీశ్వర విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఆశ్రమంలో గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. 30 అడుగుల పొడవు, 13 అడుగుల వెడల్పు, 19 అడుగుల ఎత్తులో నందీశ్వర విగ్రహాన్ని తయారు చేయిస్తామని చెప్పారు. రాయి బరువు 684 టన్నులు ఉంటుందన్నారు. విగ్రహం కు సంబంధించిన రాయి కంది మండలం ఎర్దనూర్ శివారులోని కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో లభ్యమైనట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లేపాక్షి వీరభద్ర స్వామి దేవాలయం లో ఉన్న నంది ప్రస్తుతం అతిపెద్ద విగ్రహం అని చెప్పారు. ఆశ్రమంలో త్వరలో ఏర్పాటుచేసే నంది విగ్రహం దానికంటే ఎత్తు బరువు ఉంటుందని పేర్కొన్నారు. త్వరలో భారీ వాహనంలో ఊరేగింపుగా ఆశ్రమానికి తీసుకువస్తామని తెలిపారు. విద్యాపీఠం మీడియా ఇన్చార్జి తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ బ్రహ్మశ్రీ డాక్టర్ మహేశ్వర శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో అతిపెద్ద నందీశ్వర విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని చెప్పారు. ఇందులో తాను కూడా భాగస్వామిని కావడం పూర్వజన్మ అదృష్టమని పేర్కొన్నారు. అనంతరం నందీశ్వర ప్రతిమను ఆవిష్కరించారు. సమావేశంలో సభ్యులు ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** బండలగూడలో వైభవంగా బక్రీద్ వేడుకలు.అల్లా పట్ల అపారమైన భక్తికి త్యాగనిరతీకి బక్రీద్ ప్రతీక మాజీ యంపిపి యాదగిరి యాదవ్ ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన త్యాగాల పండుగ బక్రీద్ పర్వదీనాన్ని మాజీ యంపిపి యాదగిరి యాదవ్ బండలగూడ లో అత్యంత వైభవంగా నిర్వహించారు . మత పెద్దలతో కలిసి బండలగూడలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలోయాదగిరి యాదవ్ పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక ,త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే పండుగ బక్రీద్ - పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** పవిత్ర బక్రీద్ పర్వదినం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఈద్గా వద్ద జరిగిన సామూహిక ప్రార్థనలో గౌరవ తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదర, సోదరిమనులందరికీ బక్రీద్ పర్వదినం శుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ పవిత్ర బక్రీద్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదు అని, అది దైవ భక్తికి, నిస్వార్థ త్యాగానికి నిదర్శనం అని, అల్లా పట్ల ప్రవక్త ఇబ్రహీం చూపిన అచంచలమైన విశ్వాసాన్ని స్మరించుకుంటూ ముస్లింలు ఈ పండుగను జరుపుకుంటారు అని, బక్రీద్ పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ,చాలా పవిత్రమైన పండుగ అని, మత సామరస్యానికి ప్రతీక అని ,త్యాగానికి ప్రతి రూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థిస్తూ మత సామరస్యాన్ని ప్రతిభింభించేలా బక్రీద్ పండుగను భక్తి శ్రద్దల తో జరుపుకోవాలని కోరుకుంటూ ముస్లిం సోదర సోదరీమణులందరికి బక్రీద్ పర్వదిన శుబాకాంక్షలు తెలియచేయడం జరిగినది ,బక్రీద్ చాలా పవిత్రమైన పండుగ అని ,మత సామరస్యానికి ప్రతీక అని ,ముస్లిం సోదరులందరు .పండుగను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా, సంతోషకరంగా జరుపుకోవాలని కోరడం జరిగినది.బక్రీదు పండుగను విజయవంతంగా, ఆనందముగా జరుపుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు .ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారక రామారావు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం - బండి రమేష్



**కూకట్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** తెలుగుజాతి పౌరుషాన్ని దశ దిశలా వ్యాపింపజేసిన నందమూరి తారక రామారావు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అని కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు103వ జయంతి వేడుకలను వీధివీధినా వాడవాడలా ఆయన అభిమానులు పార్టీ కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ నాయకులు సైతం ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ లు ద్విచక్ర వాహన ర్యాలీలు రక్తదానాలు అన్నదానాలు గొప్పగా నిర్వహించారు. కెపిహెచ్బి కాలనీ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని బండి రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరం నిర్వాహకుడు వెంకట్రావును బండి రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు గరికపాటి రామ్మోహన్ రావు హాజరయ్యారు .వసంత నగర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇక్కడ కార్యక్రమానికి వేలాదిమంది తెలుగుదేశం పార్టీ అభిమానులు హాజరయ్యారు. అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ప్రగతి నగర్ తో పాటు ఎన్టీఆర్ ఘాట్ వద్ద జరిగిన ఎన్టీఆర్ జయంతి కార్యక్రమానికి బశీడి రమేష్ హాజరై ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# చండీశ్వరి నాగర్ లో పర్యటించినా నాగారం డివిజన్ కాంగ్రెస్ నాయకులు





**ఘట్కెసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధి చండీశ్వర్ నగర్ కాలనీ వాసుల పిలుపుమేరకు నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి మరియు యువ నాయకులు జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని కాలనీలో ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కరించమని కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరడం జరిగింది. వీలైనంత త్వరగా సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ రెడ్డి కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్ చెరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి



**పటాన్‌చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి బక్రీద్ పండుగ సందర్భంగా మైనారిటీ నాయకులు ఘౌస్ భాయ్, కుతుబుద్దీన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకొని సోదరభావంతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, నర్సింహా పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** తెలుగుజాతి ఇలవేలుపు, మరణం లేని జననం, తెలుగుజాతి కీర్తి మకుటం, తెలుగునేల ముద్దుబిడ్డ, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ, మాజీ ముఖ్యమంత్రి వర్యులు, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ లో పద్మ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర చిరస్థాయిగా వేసుకున్న నాయకుడు, సూర్య చంద్రులు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించిన మాహానుభావుడు , విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, పద్మ శ్రీ స్వర్గీయ డా. నందమూరి తారక రామారావు ,ఎన్టీఆర్ 103వ జయంతి ని పురస్కరించుకుని జయంతి వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో, విశ్వ విఖ్యాత నట సార్వాభౌమునిగా యావత్ ప్రపంచానికి ఆయన ఒక కళాప్రవీనుడిగా, కుల,మత బేధం లేకుండా అందరి అభివృద్ధి కోసం కృషి చేసిన సాక్షాత్ భగవత్ స్వరూపుడుగా అందరివాడు అయినటువంటి అన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు కీ.శే. నందమూరి తారకా రామారావు కు జన్మదినం శుభాకాంక్షలు తెలియ చేస్తున్నాను అని, పిఏసి చైర్మన్ గాంధీ తెలియ జేసారు. అదేవిదంగా ఎంతో మందికి ఆయన స్ఫూర్తి ప్రదాత అని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు. రాజకీయాలకు నూతన నిర్వచనం ఇచ్చి కోట్లాది జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు, పార్టీ స్థాపించి 9 నెలల్లోనే అధికారం కైవసం చేసుకొని సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నానుడి నిజం చేస్తూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయం గా ముందుకు వెళ్లారని బడుగు బలహీన వర్గాలకు, యువత కు రాజకీయ అవకశాలు కలిపించి కొత్త అధ్యాయం ఎన్టీఆర్ గారు సృష్టించారని, మరణం లేని జననం. తెలుగువాడి కీర్తిని నలుదిశలా ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన యుగపురుషుడు ఎన్టీఆర్ గారు అని,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అని ,పేదవాడు బ్రతకడానికి కనీస అవసరాలైన తిండి, గూడు, బట్ట అని నమ్మి వాటిని కల్పించి వారి జీవితాలలో వెలుగు నింపారని, అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందించిన పరిపాలన దక్షకుడు అని, పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేశారాని, ఆస్తి హక్కు కలిపించారని, మహిళలకు రిజర్వేషన్ ,మహిళ సాధికారికథకు విశేష కృషి చేసిన మహానుబావుడు ఎన్టీఆర్ అని పిఏసి చైర్మన్ గాంధీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, శ్రేయాబిలాషులు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గోనాలని నీలం మధుకు ఆహ్వానం



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** బక్రీద్ పర్వదినం సందర్భంగా చిట్కుల్ క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన నీలం మధు ముదిరాజ్ .అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను, కార్యకర్తలు నీలం మధును కలిశారు. వారిలో సంగారెడ్డి నియోజకవర్గం సంగారెడ్డి పట్టణానికి చెందిన మధు యాదవ్ తేది 29/05/2026 నాడు ప్రారంభించబోతున్న నూతన వారణాసి ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవానికి నీలం మధును ఆహ్వానించారు, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ లో తెలంగాణ ఐక్యత ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తేది 31/05/2026 నాడు జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి నిర్వాహకులు నీల మధును ఆహ్వానించారు.

# మతసామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సదాశివపేట పట్టణంలో బక్రీద్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ సౌభ్రాతృత్వం, శాంతి, ఐక్యతకు ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుందని అన్నారు.పట్టణంలోని ప్రార్థనా స్థలానికి చేరుకున్న చింత సాయినాథ్ కి ముస్లిం పెద్దలు, యువకులు స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని పలువురిని ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీడియో కాలనీలో నాలా సమస్యను ఎంపీ దృష్టికి తీసుకువెళ్తానన్న రవికుమార్ యాదవ్




**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** విడియా కాలనీలో చేపడుతున్న నాలా పనులను ఆపి ఎప్పటినుంచో ఉన్న నాలా పెద్దది గా మార్చే పురుద్ధరణ పనులు చేపట్టాలని కోరిన కాలనీ వాసులు.విడియా కాలనీ నాలా సమస్య పై ఎంపీ దృష్టికి తీసుకెళ్లి వారితో కలిసి పర్యటించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని మాటిచ్చిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.విడియా కాలనీలో చేపడుతున్న నాలా పనుల వలన కాలనీ ప్రజలు రాబోయే రోజుల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కావున నాలా పనులను ఆపి ఎప్పటినుంచో ఉన్న నాలా ను పెద్దదిగా మార్చి పునరుద్ధరణ పనులను చేపట్టాలని కాలనీ వాసులు కోరగా ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్లి వారితో కలిసి పర్యటించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చిన .. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విడియా కాలనీ ప్రజలకి, అలాగే ఏ కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా నాలా పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకుందామని, ఈ సమస్యను ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్లి ఎంపీ గారు, సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేసి అందరికి అభిప్రాయాలు సేకరించి అందరికీ ఆమోదయోగ్యం గా ఉండే విధంగా నాలా పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది,

ఈ సమావేశంలో సమ్మెట ప్రసాద్, ఏం. వి రావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర రావు, సత్యనారాయణ, నరసింగరావు, రెడ్డి, శ్యాం రావు మరియు ఇతర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి గా తోపాజి అనంత కిషన్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ని నియమించిన జగ్గారెడ్డి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పూర్తి స్థాయి ఇంచార్జి గా మరియు మున్సిపల్ వ్యవహారాల ఇంచార్జి గా తోపాజి అనంత కిషన్ ను నియమించిన జగ్గారెడ్డి పట్టణ కమిటీ నియామకం వ్యవహారాల బాధ్యతలు చూడాలని తెలిపారు సమన్వయ కర్తలుగా కంబలపల్లి రాంరెడ్డి సీడీసీ చైర్మన్ సిద్దన్న బ్లాక్ ప్రెసిడెంట్ నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు తో కలిసి పనిచేయాలని సూచించిన జగ్గారెడ్డి

# ఎన్టీఆర్‌కు.. భారతరత్న!

## కేంద్ర ప్రభుత్వానికి వినతి

- మహానాడులో ఏకగ్రీవ తీర్మానం
- టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి
- ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా
- రైతుకు నేస్తం.. మహిళలకు అండ, కార్మికులకు అభయం
- అన్న ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్న చంద్రబాబు



వాస్తవ తెలంగాణ

మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి సెంటిమెంట్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతానని పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో జరుగుతున్న మహానాడు వేడుకలలో రెండో రోజైన గురువారం నాడు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, టీడీపీ సీనియర్ నేతలు, మంత్రులు నివాళులు అర్పించారు. 1,875 క్లస్టర్ల నుంచి మహానాడుకు టీడీపీ నేతలు, శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడులో ఆయనకు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం ప్రసంగించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ప్రతిపాదించారు.



### ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా..

దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని చంద్రబాబు కోరారు. ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తమని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ అంటే అన్నివర్గాలు ప్రేమించే నాయకుడని ప్రశంసించారు. సాధారణ ఉద్యోగిగా మొదలై, సినిమా స్టార్‌గా ఎదిగి, ప్రజల కోసం పార్టీ పెట్టి సీఎంగా ఎదగడం ఆయనకే సాధ్యమని కీర్తించారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ ఎప్పుడూ వీడలేదని తెలిపారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనేదే ఎన్టీఆర్ సిద్ధాంతమని పేర్కొన్నారు.

### ఎన్టీఆర్ జయంతి తెలుగువారికి పండుగ రోజు..

తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు అని తెలిపారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారని ప్రశంసించారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారని తెలిపారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుందని చెప్పారు. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దానికి తిరుగు ఉండదన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరని.. ఆయన మొదట సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరారని ప్రస్తావించారు. నీతి నిజాయితీతో ఆయన సినిమాల్లోకి వచ్చారని.. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిందని.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించిందని సీఎం చంద్రబాబు తెలిపారు.



### యువతకు దిక్సూచి..

ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం.. యువతకు దిక్సూచి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారని ప్రస్తావించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ నాయకత్వం ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దామని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదామని అన్నారు. తెలుగు వెలుగుగా నిలిచిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది మన అందరి డిమాండ్ అని చెప్పారు.

### ఆయన సేవలు విశిష్టం..

తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం, అపూర్వమని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల మనోభావాలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని తెలిపారు. ఇది మనందరి ఆకాంక్ష, ప్రతీ తెలుగు వారి కోరిక అని చెప్పారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.కాగా, ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలనే తీర్మానంపై జయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జాతీయ ఉపాధ్యక్షులు టీడీ జనార్దన్, మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తదితరులు ప్రసంగించారు.

### ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు

బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలకు చంద్రబాబు, లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. మహానాడు వేదికపై పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.ఎ షరీఫ్ సహా ముస్లిం నేతలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియచేశారు



# ఎన్టీఆర్‌కు ప్రముఖుల నివాళి

- తాతకు జూనియర్ ఎన్టీఆర్ అంజలి
- నందమూరి కుటుంబసభ్యులూ హాజరు
- ఎన్టీఆర్ సేవలను స్మరించుకున్న చిరంజీవి

దివంగత మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడు, సినీ దిగ్గజం నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్‌బండ్ సమీపంలోని ఎన్టీఆర్ గార్డెన్ వద్ద గురువారం ఆయనకు అభిమానులు, పార్టీ కార్యకర్తలు, సినీ ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ ఇవాళ ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో ఎన్టీఆర్ గార్డెన్‌కు చేరుకుని, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి వినమ్రంగా నమస్కరించారు. అలాగే నటుడు కల్యాణ్ రామ్ తో పాటు నందమూరి కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలు, సినీ ప్రముఖులు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని మహానేతకు నివాళులు అర్పించారు. ఇక దగ్గుబాటి దంపతులు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎన్టీఆర్ సతీమణి లక్ష్మీపార్వతి, తదితరులు ఎన్టీఆర్ సమాధి వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి అంజలి ఘటించారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహానుభావుడని పలువురు కొనియాడారు. సినీ రంగంలోనూ, రాజకీయ రంగంలోనూ ఆయన చేసిన సేవలు మరువలేనివని గుర్తుచేశారు.

### ఎన్ని తరాలు మారినా.. చిరంజీవి

ఎన్ని తరాలు మారినా మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ప్రభావం చరిత్రలో ఎప్పటికీ చెరిగిపోదని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా చిరంజీవి ఘన నివాళులు అర్పించారు. . 'ఎన్ని తరాలు మారినా ఆ తారక రాముని ప్రభావం చరిత్రలో ఎప్పటికీ చెరిగిపోదు' అని తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.



